శుభాకాంక్ష

కె.వి.యస్. రామదాస్

అప్పుడే వచ్చిన పత్రికలో — మునిగిపోయివ నేను 'పోస్టు' అన్న కేకతో ఉలిక్కిపడి చూచాను. పోస్టుమాన్ ఒక కవరు పట్టుకునిఉన్నాడు. గబగబా వెళ్ళి అందుకున్నాను. 'శ్యామల' మీరేనా ? అంటూ ఎగాదిగా చూచాడు.

చాలారోజుల తరువాత నా పేరుమీద వచ్చిన ఉత్తరం ఇదొక్కటే. ఆశ్చర్యంతో చింపి చదివాను. నిర్మలదగ్గరనుంచి వచ్చింది :

"శ్యామలా,

ఆశ్చర్యపడుతున్నావుగదూ. ఇన్నాళ్ళబట్టి ఉత్తరం వ్రాయలేకపోయాను శ్యామలా ! నా బాధలతో నేనే సతమతమయి నిన్ను కష్టపెట్టలేకపోయాను. నిజంగా, అవి బాధలు కావు శ్యామలా! బాధ్యతలు. ఇన్నాళ్టికి నీకు వ్రాయటానికి మంచి విషయం దొరికింది. నీవు సంతోషిస్తావనుకుంటాను. రేపు 15వ తారీఖున నా పెళ్ళి. నీతో ఎంతో మాట్లాడాలని ఉంది. తప్పకుండా వస్తావుగదూ.

నీ నిర్మల."

నా కళ్ళను నమ్మలేకపోయాను. నిర్మలకు పెళ్ళి. నాకు నిజంగా ఒక్కసారి హాయనిపించింది. అవును అంతేగదూ. నా చిన్ననాటి స్నేహితుల్లో నాకు ఇప్పట్లో తెలిసింది నిర్మల ఒక్కతే. మూడేళ్ళుగా అనవాలు దొరకని తరువాత వచ్చింది ఈ ఉత్తరం. ఆ సాయంత్రం వారు రాగానే చెప్పాను., వెంటనే మా ఊరువెళ్ళాలని.

"అంత తప్పనిసరి పని ఏమిటో చెప్పుశ్యామలా! అలాగే వెళదాం" అన్నారు.

"అయితే ఉండండి; కాఫీ తెస్తాను, తరువాత చెప్తాను."

కాఫీ చప్పరిస్తూ "భలేగా ఉంది శ్యామలా! సరే, అసలు సంగతి చెప్పనేలేదు." అన్నారు.

"పెద్దకథ ఓపిగ్గా వింటారుగదూ"

"కథా ? కానీ, నింపాదిగా కానీ; వంటయిందేగా ఒకటేసారి భోజనానికి లేద్దాం" నవ్వుతూ అన్నారు.

"వినండి—మరి. నిర్మల నా చిన్ననాటి స్నేహితురాలు. నేనూ నిర్మలా కలిసి చదువుకున్నాం. స్కూల్లో

బొంబాయి ఆంధ్ర మహాసభ పోటీలో బహుమతి పొందిన కథ

మాస్టారు నిర్మల వాళ్ళ నాన్నే; ఎంత మంచివారని. నిర్మల—వాళ్ళమ్మ చిన్నప్పుడే చనిపోయింది. నిర్మల చెల్లి మల్లి, అన్నయ్య గోపి. గోపికి నిర్మల అంటే తగని ఇష్టం. ఏ ఆట ఆడినా నిర్మలని దొంగకానిచ్చే వాడుకాదు. కాని తనికి చెడ్డసావాసాలు అలవాటు పడ్డాయి. సరిగా బడికి వచ్చేవాడుకాదు. గోపి అంటే మాస్టారుకి ప్రాణం. మల్లి గారాబు పిల్లగా పెరిగి పెంకితనం నేర్చుకుంది. మాస్టారు పిల్లల్ని ఎప్పుడూ ఏమీ అనేవారుకాదు. తన సంతానాన్ని చూచి ఆయన మురిసిపోయేవారు. ఒకరోజు మాస్టారు అందర్నీ ఏడో ఎక్కం ఒప్పచెప్పమన్నారు. పిల్లలు చాలామంది చెప్పారు. నిర్మల చెప్పలేక తప్పులు చెప్పింది. పిల్లలందరు గొల్లుమన్నారు. మాస్టారు కోపంపట్టలేక నిర్మలను బెత్తంతో బాదేశారు. నిర్మల వెక్కివెక్కి ఏడుస్తూ ఉండి పోయింది. మర్నాడు నిర్మల బడికి రాలేదు. ఉండ బట్టలేక మాస్టారింటికెళ్ళాను. నిర్మల మంచంలో కదలకుండా పడుకొమంది. మాస్టారు దిగాలుపడి కూర్చోనున్నారు.

"నిర్మలకు జ్వరమొచ్చిందా మాస్టారూ" అన్నాను.

"అవునమ్మా; ఈ పాపిష్టిచేతులతోనే నా తల్లిని కొట్టాను. నా చేతులు పడిపోను" అంటూ వాపోయారు ఆయన.

వారంరోజుల తరువాత నిర్మల, మాస్టారు, బడికి వచ్చారు. బడికి రాగానే మాస్టారు చేసిన మొదటి పని బెత్తాన్ని ముక్కలు చేసి అవతల పారే శారు. మళ్ళీ నే నెప్పుడూ మాస్టారు ఎవర్నీ కొడుతుండగా చూడలేదు. పైగా ఇంకో మాస్టారు కొడుతూంటే పరుగెత్తుకుంటూ వెళ్ళి వాణ్ణి ఇవతలకు లాక్కొచ్చేసి వాడికి రానిదేదో చెప్పి పంపించే వారు.

మాస్టారు సంపాదన చాలేదికాదు. అయినా పిల్లలకు ఏమీ లోపం రాకుండా చూచేవారాయన. గోపీని పెద్దచదువు చదివించాలని కోరిక. మరు పటి సంవత్సరమే హైస్కూలులో చేరాల్సిన గోపి ఒకరోజంతా ఇంటికి రాలేదు. ఎక్కడికి కెళ్ళాడో వస్తాడుగదా అని మాస్టారు ఊరుకున్నారు. రెండురోజులు గడిచాయి. ఇంతలో ఇంకో విషయం తెలిసింది. ఊళ్ళో పెద్దరెడ్డిగారబ్బాయి, గోపి కలిసి పక్క ఊళ్ళో తిరణాల కెళ్ళటానికి టిక్కెట్టు లేకుండా రైలెక్కారు. కాని అది మెయిలు కావటంతో వీళ్ళు దిగాల్సిన స్టేషనులో ఆగలేదు. ఆగిన స్టేష నులో ఆ అబ్బాయి దిగేశాట్ట. గోపి అతనికి కనబడ లేదట. అతను మాత్రం వచ్చేశాడట. గోపి విషయం ప్రతిపేపర్లోను వేయించారు. కాని ఆచూకీ దొరక లేదు. మాస్టారి గుండె వ్రక్కలయింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న గోపి గురించి ఆయన ఆలోచిస్తుండే వాడు. ఆయన మొగంమీద ఆ తర్వాత నేను నవ్వే చూడలేదు. బడికి వెళ్ళేవారు; వచ్చేవారు. ఎవరి సంగతి పట్టించుకునేవారుకాదు. ఊళ్ళో అందరూ 'పాపం !' అనుకునేవారు మాష్టార్నిచూచి నప్పు డల్లా. పదకొండేళ్ళకి నేను, నిర్మలా ఐదో తరగతి ప్యాసయ్యాము. నిర్మల-చెల్లెలు మల్లి నాలుగోతరగతి చదువుతుండేది.

ఆ తరువాత కొన్ని కారణాలవల్ల నిర్మలకు దూరమయి, నాన్న వాళ్ళతో వెళ్ళిపోయాను. ఆరేళ్ళవరకూ మళ్ళీ ఆ ఊరు వెళ్ళలేదు. అప్పటికి నేను ఎస్సెల్సీ పూర్తిచేశాను. ఊరికి వెళ్ళటం తోటే నిర్మల—వాళ్ళింటికి వెళ్ళాను. మాస్టారు వాకిట్లో కనబడ్డారు. చాల చిక్కిపోయారు. మొహంలో కళ అవుపించలేదు.

ఆయనే పలకరించారు: "నిర్మల స్నానం చేస్తోంది; వస్తుంది; కూచోమ్మా" అన్నారు.

నేను కూర్చుంటూ చుట్టూ చూశాను. ఇల్లు బాగా పాతబడిపోయింది. ఒక గోడమీద గోపి ఫోటో కనిపించింది. చిన్నప్పుడు ఊళ్ళోకి పావలాకు ఫోటో తీసేవాడు వచ్చినప్పుడు గోపి పావలా సంపాయించి తీయించుకున్న ఫోటో అది. బిళ్ళంగోడి తగిలి కంటిమీద పడ్డ మచ్చ స్పష్టముగా కనిపిస్తోంది. మాస్టారు బయటికి వెళ్తూ ఫోటో దగ్గర కాసేపు ఆగి వెళ్ళటం గమనించాను. నా కళ్ళు చెమర్చాయి.

ఇంతలోకే నిర్మల వచ్చింది. అప్పుడే స్నానంచేసి తెల్లచీర కట్టుకుంది. మనిషి చక్కని కుందనపు బొమ్మలా ఉంది. నాకే ఆశ్చర్య మేసింది. నిర్మలే పలకరించింది. ఆరేళ్ళ తర్వాత కలిశాం కదా. గంటల తరబడి మాట్లాడుకున్నాం. మాటల్లో తెలిసింది, నిర్మల కూడా ఆరోఫారం పాసయిందనీ, వాళ్ళ నాన్న గోపిని గురించి ఎంత ఆలోచించేదీ, ఆయన సంపాదన ఎలా చాలనిదీ, తను ఇతరుల సాయంతో చదువు ఎలా పూర్తిచేసింది అంతా ఓపిగ్గా చెప్పింది. నిర్మలస్థానంలో నన్ను ఊహించలేక పోయాను.

తరువాత నిర్మలదగ్గరినుంచి అప్పుడప్పుడు ఉత్తరాలు వచ్చేవి. ఒకరోజు వ్రాసిన ఉత్తరంలో

'శ్యామలా !

మా మల్లి—పెళ్ళి వారంరోజుల్లో; వాళ్ళు చెల్లెల్ని చేసుకొంటామన్నారు. నాన్నగారి స్నేహి తులు ఒకరు కుదిర్చా రా సంబంధాన్ని. కట్నంకోసం ఉన్నఇల్లు, నేల అమ్మేశాం. నిన్ను పిలవలేదంటావేమో. మాకే సరిగా పిలుపు లేదు శ్యామలా. నీకేం రాయ మంటావు ? నాన్నగారు నా పెళ్ళి గురించి బాధ పడుతున్నారు శ్యామలా. నేను మల్లిపెళ్ళికి మను స్ఫూర్తిగా ఒప్పుకున్నాను. నా కెలాగూ సుఖపడే రాత లేదు. కనీసం నా చెల్లిఅన్నా సుఖపడుతుందిగదా ? నీ క్షేమం వ్రాస్తూవుగదూ.

నీ నిర్మల.'

అంటూ వ్రాసింది. నేను వెంటనే ఉత్తరం వ్రాశాను. కాని మళ్ళీ జవాబురాలేదు. చెల్లెలు—పెళ్ళి తన పెళ్ళికిముందే చూడాల్సొచ్చింది. నిర్మల స్థితికి నాకు దుఃఖం వచ్చింది. తెలిసో తెలియకో గోపి వెళ్ళిపోయాడు. ఏమీ చెయ్యలేక మల్లి నిష్క్ర మించింది. ముసలి తండ్రి—భారం నిస్సహాయురాలు మీద పడింది. మరి మాస్టారు ఆ బాధ ఎలా భరి స్తున్నారో. మాస్టారు బాధపడటంతప్ప ఏమీ చెయ్యలేరు. నిర్మల అమ్మలక్కల మాటలు ఎలా భరిస్తుందో. తనకు పెళ్ళిచేయమని నిర్మల తండ్రి నడగలేదుగదా ! అలాగని స్వతంత్రించేంతటి ధీరు రాలుకాదు. తండ్రి తన కూతుర్ని ఉద్యోగం చేయమన లేడుగా. మరి ఇల్లుకూడా లేకపోయాక ఎక్కడ కెళ్ళారో ఏమయ్యారో తెలియదండి. ఇన్నాళ్ళికి ఈశుభవార్త వింటానని నే ననుకోలేదు. ఇటు వంటప్పుడు తప్పకుండా వెళ్దామండి." ఆశగా చూశాను.

"నిజమే శ్యామలా! నిర్మల—పెళ్ళి నేనుకూడా చూడాలి." నవ్వుతూ అన్నారు.

మర్నాడు పోస్టులో శుభలేఖ వచ్చింది. నాకు అందించబోయి త్రిప్పిచూశాడు పోస్టుమన్. ఆశ్చర్యపోయాడు.

"క్షమించండి ! ఈ నిర్మల ఎవరండి" అన్నాడు ఆత్రంతో

"నా స్నేహితురాలు" ఈ వివరాలు నీ కెందు కన్నట్టు చూశాను.

"వీళ్ళదిఊరు ?" మా ఊరే ఫలానా అనిచెప్పాను. అతని ముఖం సంతోషంతో వికసించింది. "నిర్మల మాస్టారుగారి అమ్మాయిగదూ, మీరూ ఆమె కలిసి

—41 వ పేజీ చూడండి

గులాబి

నున్న సత్యప్రసాదరావు.

ఎఱ్ఱని గులాబి
తియ్యని జిలేబి
గులాబి వాసనే
జిలేబి వాసన.

మగువల మనసులో
మమత గొలిపే పువ్వు
మన్మథుని వింటికే
మురువునిచ్చే పువ్వు.

వయ్యారి జడలోన
శయనించు పువ్వు
హరిదాసు మెడలోన
నాట్యమాడే పువ్వు.

పున్నమి రేయిలో
తారకల తళతళలో
పరిమళమ్మును చిమ్మి
పరవశింపగ జేయు.

కవుల డెందములలో
కదలు భావమ్ము
కంజజుని సృష్టికే
గర్వ కారణము.

సకల లోకమ్ముకు
సమ్మోహనాస్త్రమా !
రస జగత్తున కెల్ల
రాణివో యేమో !

శుభలేఖ

21-వ పేజీ తరువాయి

విడువుకున్నారుకదూ! గోపి వెరుగుదురా" గబగబా అవేశాడు.

గోపి—ఫోటో స్మృతి పథంలోకివచ్చింది. కంటి మీద మచ్చ. పోస్ట్‌మన్ టోపీ తీసేశాడు. గుర్తొచ్చింది; అతను గోపీయే.

"మీరు, మీరు.... గోపీయే గదూ" అన్నాను.

"అవునండి శ్యామలగారూ! థాంక్స్! గుర్తున్నందుకు. మా నిర్మల ఎట్లా ఉంది? ఎక్కడ ఉంటున్నారు? మా మల్లి, నాన్న ఎలాఉన్నారు? నాగురించి వాళ్ళేమనుకుంటున్నారు?" అంటూ ఆత్రంగా ప్రశ్నించాడు.

రండి; లోపల కూర్చుందామని కుర్చీ చూపించాను. సంచి అవతల పడేసి కూర్చున్నాడు.

"మూడేళ్ళ క్రిందట నిర్మలను కలుసుకున్నాను. అప్పటికి ఎస్సెల్సీ పాసయింది. తరువాత మల్లికి పెళ్ళయినట్టు ఉత్తరం వచ్చింది. మళ్లీ మూడేళ్ళ తరువాత ఈ శుభలేఖ, నిన్న ఉత్తరం. మీ నాన్నగారు ఇప్పటికీ నీ గురించి దిగులు పడుతూనే ఉన్నారు. పెళ్ళికి మీరొస్తే నిర్మల జీవితం ఆనందమయమవుతుంది. తప్పకుండా రండి." అన్నాను.

అతను నాన్నగారిని గురించిన మాటలతో ఉక్కిరిబిక్కిరయిపోయాడు: "నిజంగా మానాన్నగారిని ఎంతో బాధపెట్టానండి, పెళ్ళికి తప్పకుండా వస్తానండి" అన్నాడు.

"మరి ఈ ఉద్యోగం...." అంటూ సగంలో ఆపేశాను.

"అవునండి శ్యామలగారూ! ఏదో స్టేషనులో ఏడుస్తుంటే బోస్టల్ స్కూలులో చేర్పించారు పోలీసులు. అక్కడ వంటపట్టినంత చదివి, బయట పడ్డాను. ఇన్ని రోజులుగా మిమ్మల్ని చూస్తున్నాను గాని, గుర్తుపట్టలేకపోయాను." అన్నాడు.

"రేపు నా డ్యూటీ అయిన తరువాత—బండికే వస్తానండి. నా సంగతి మీరు నిర్మలకు చెప్పకండేం! పరాసరి నేనేవచ్చి ఆశ్చర్యపరచాలి. సరేనా? మరి వస్తానండి" అంటూ సంతోషంతో సంచి ఊపుకుంటూ వెళ్ళిపోయాడు.

హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనకు నేను విస్తుపోయాను. ఇంక కనబడడు అన్న గోపి, తన కళ్ళముందర ఇంతవాడయి కనిపిస్తే మాష్టారి మన స్సెలా ఉక్కిరిబిక్కిరిరవుతుందోనని ఆలోచిస్తుండగా వారొచ్చేశారు.

"సెలవు గ్రాంట్; శ్యామలా రేప్రొద్దుట బండికే రెడీ" అన్నారు హుషారుగా.

"ఏమండీ! ఇంకో విశేషం" అన్నాను.

'ఏమిటంటూ' ప్రశ్నార్థకంగా చూశారు.

'మన పోస్టుమన్ లేడూ!" అంటూ ఆపాను.

"ఎందుకులేడు? ఉన్నాడు, అయితే" ఆశ్చర్యార్థకంగా మారింది.

"అతనే గోపీ, ఇవ్వాళ శుభలేఖ అందిస్తుండగా తెలిసింది" అంటూ నవ్వాను.

"ఏమిటీ ! మిస్టరీ!" అంటూ కాఫీ గభగబా త్రాగేశారు.

• * •

స్టేషనులో దిగి బండి మాట్లాడుకొని నిర్మల ఇచ్చిన అడ్రసుకు వెళ్ళాము. వాకిట్లోనే నిర్మల మొహమింత చేసుకొని ఎదురొచ్చింది. అది డాక్టర్ మధుగారి యిల్లు. నిర్మల అక్కడెందుకుందో అర్థం కాలేదు. ప్రశ్నలడగడానికి నిర్మల సందివ్వలేదు. ఇల్లంతా పెళ్ళి కళలతో కలకలలాడుతూఉంది. నేనూ, ఆయనా స్నానం చేసేటప్పటికి భోజనాల వేళయింది. భోజనాలు కూడా అయినాయి.

తమలపాకులకు సున్నం రాసుకుంటూ ఆయన అన్నారు: "నిర్మలను పిలిచి సంగతులు కనుక్కో శ్యామలా! నస్సెప్పుతో చంపక."

ఇల్లంతా వెదికి నిర్మలను లాక్కొచ్చాను.

"విశేషాలు ఏమిటి నిర్మలా? నా ఉత్తరానికి జవాబు లేదేమిటి? ఈ మూడేళ్ళుగా ఎక్కడున్నారు? ఈ డాక్టర్ ఎవరు? మాస్టారేరీ నిర్మలా ?" ఆత్రంగా అడిగేశాను.

నిర్మల ఒక్కసారి గంభీరంగా ముఖం పెట్టింది. నేను, మావారు ఆత్రంగా నిర్మలవేపు చూస్తున్నాం.

"అవును శ్యామలా! ఉత్తరాలు వ్రాయలేదు. మల్లి — పెళ్ళయినతరువాత మాకు ఆ వూరితో ఋణంతీరిపోయింది. మల్లిదగ్గర్నుంచి సరిగాఉత్తరాలు రావటంలేదు శ్యామలా! నా చదువు తరువాత కొద్ది రోజులు వూర్కే ఉన్నాను. నాన్న నాకు పెళ్ళి చేయాలని శతవిధాల ప్రయత్నించారు శ్యామలా! ఎటు చూచినా కట్నమనే కందకం దాటరానిదిగా కనబడింది. కష్టపడి నాన్న తీసుకొచ్చిన సంబంధాలన్నీ కట్నందగ్గర విడిపోయేవి. నాన్న ఎంతో కుమిలిపోయ్యేవారు. ఒకసారి నాన్న స్నేహితులు కట్నంతక్కువలో మల్లికి సంబంధం కుదిర్చారు. కాని నాన్నబాధ నాకు పెళ్ళిచేయకుండా మల్లికెలా చేస్తానని. అప్పటికి నాన్న రిటైరయ్యారు. ఉన్న నేల మల్లికోసం అమ్మేస్తే, నా జీవితమెట్లాగని బాధపడేవారు. నా ముందు నాన్న కంటతడిపెట్టిన క్షణాలుకూడా ఉన్నాయి శ్యామలా! ఇంతటి సున్నిత హృదయం గల నాన్నని సుఖపెట్టాలంటే అప్పట్లో నాకు ఒక్కటే మార్గం తోచింది శ్యామలా! మల్లి-పెళ్లికి మనసారా ఒప్పుకున్నాను. నాన్న స్నేహితుడు అతికష్టంమీద పెళ్ళి అయిందనిపించారు. ఆ వూళ్ళో యిరుగు పొరుగమ్మల పోరెక్కువయింది. మా నాన్నను, నన్నుకూడా వేలెత్తి చూపించేవారు. "ఇదేం చోద్యమమ్మా" అనే మాటలు నా చెవిని కూడా పడ్డాయి. నాన్న ఈ దెబ్బతో మరీ కృంగిపోయారు. మల్లిమొగుడువాళ్ళు మా గురించి ఏమీ విచారించలేదు. దాంతో ఆ వూరొదిలేసి ఇక్కడికొచ్చాము. అదృష్టవశాత్తు తొందరగా నాకొక ఉద్యోగం దొరికింది. నాన్న పెద్దవాడవటంతో ఆయన ఆరోగ్యం క్షీణించింది. మందులకు మాకు లకూ, నా సంపాదన చాలేదికాదు. కాని నాన్నకు సేవచేయడంలో నా కానందం కనిపించేది శ్యామలా! నాన్నమాత్రం:

"అమ్మా! నన్నొదిలేసిన వాళ్ళందరూ బాగుపడ్డారమ్మా! నువ్వుమాత్రం నన్నంటిపెట్టుకుని ఇన్ని కష్టాలు పడుతున్నావుగదామ్మా. కాని నీకు నా ఋణం తీర్చలేకుండా ఉన్నాను నిర్మలా! నేను నిస్సహాయుణ్ణి. అమ్మా! నిస్సహాయుణ్ణి" అంటూ వాపోయేవారు.

"ఇప్పుడేం తక్కువ నాకు" అంటూ ఓదార్చేదాన్ని. డాక్టర్ మధుగారు నాన్నకు మందిచ్చేవారు. మా సంగతి అంతా తనకు తెల్సిని మా దగ్గరేం చర్చించేవారుకాదు. నేను మొదట్లో ఆశ్చర్యపడ్డ

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయిన భార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ. 2 ఎం.ఒ. చేయండి. నెలలవారిగా 12 నెలలకు 1 సం॥రం జాతకం రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసినట్టి ముతెలిపినవాలును

హనుమాన్ జ్యోతిషాలయము,

10వ లైను, అరండల్‌పేట, గుంటూరు-2.

RATNAM'S N-OIL

(పై పూతకు మాత్రమే)

అంగ నరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/—లు. వి.పి. 1-4-0. కావలసినవారు ముందుగా 1-4-0 సంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటు గుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)

మలకపేట బిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్‌వద్ద, హైదరాబాద్ 24 (ఆంధ్రప్రదేశ్)

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరం లేదు ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన అయుర్వేద ఔషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. రు. 3-75. పోస్టేజి ప్రత్యేకం.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు.- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు ... రూ 3-50

యువతి – స్త్రీలను గురించి అనేక. కుతూహల విషయాలు ...... రూ 3 50

సంతానము – గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు .... రూ 3 50

ఉమ్మక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00

ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5-00

ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను- గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50

పోస్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలోముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును. ఎండకు వచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును

వెల రూ 1-75 అన్నిషాపుల్లో దొరకును.

JANITA PRODUCTS ELURU A. P.

దేశ రక్షణ నిధికై
ఉదారంగా విరాళాలు యివ్వండి

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ
శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా
తయారైనది!

సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన
ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!

శాశ్వతమైన శుద్ధిచేసిన
నైలాన్ కుచ్చుల వలన
ఇది బాగా మన్నుతుంది!

TB/G/13 T

ముచ్చట
అయిన
జుట్టు
రహస్యం...

అందంగా, ఒత్తుగా, పొడుగుగా కురులను పెంచు
కొనడంలోగల రహస్యం క్రమం తప్పకుండా కేశ
పోషణ చేసుకొనడంలోనే గాకుండా, తగిన తల
నూనెను ఎన్నుకొనడంలోనే వుంది.
క్రమం తప్పకుండా వాడి అది జుట్టును రాలకుండా
చేసి ఒత్తుగా పెంచగలదని తెలుసుకున్నవారే
కలకత్తా కెమికల్‌వారి కాస్టరాల్‌ను ఎంచుకొంటారు.

పెద్ద సీసాలలోను
చిన్న బుడ్లలోను
లభించును.

కాస్టరాల్
మంచి సువాసనలీనే ఆముదపు నూనె

ది కలకత్తా కెమికల్ కం. లి.,
కలకత్తా-29.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

CAS 1/62-53 TEL

దేశరక్షణ నిధికి ధారాళముగా విరాళములు యివ్వండి.

శుభలేఖ

తరువాత చాలా మంచివాడు అని తెల్సుకున్నాను. నాన్నను ఆయన మాస్టారు అని పిల్చేవాడు. నాన్నకు అలా పిలుస్తూంటే ఎంతో హాయిగా ఉండేదట; నాతో అనేవారు. అలవాటయిన పదంకదూ మరి. ఒకరోజు నాన్నకు విపరీతంగా జ్వరంవచ్చి మాట్లాడ లేకపోయారు. డాక్టరుగారింటికి పరుగెత్తు కుంటూ వెళ్లాను. ఆయన కార్లోనే వచ్చి నాన్నను చూశారు. బయటకువచ్చి "లాభంలేదు నిర్మల గారూ" అన్నాడు. 'అయినా ఉండండి' అంటూ ఒక ఇంజక్షనిచ్చారు. కాస్సేపటికి కళ్ళు తెరచారు నాన్న. నా సంతోషానికి అంతులేదు.

ఇంతలోకే డాక్టరు "నిర్మలగారూ మీరు మందుకు నా వెంబడి రావాలి" అన్నారు.

ఆయన కార్లోనే వెళ్ళాను. కూర్చోమని కాస్సేపు మౌనంగా వూరుకున్నారు. "డాక్టరుగారూ" నేను ఆత్రంతో పిలవటంతో:

"నిర్మలగారూ! నేను డాక్టరు మధునుగాదు మాధవాయిని. మీ నాన్నగారి తరగతిలో ఎక్కువగా అల్లరిచేసేవాణ్ని. కాని నేను తెలివిగలవాణ్నని ఆయన కొక నమ్మకముండేది. అందుకని నన్ను ఏమీ అనేవారుకాదు నిర్మలగారూ! తరువాతనే డాక్టరీ ప్యాసయ్యాన: మీ వూరి కొచ్చినప్పుడు మాస్టారుని గురించి, ి ంరించి తెలుసుకుంటూండే వాణ్ని. డాక్టరు—అం.ు తరువాత ఆయన నన్ను గుర్తుపట్టలేదు కాని, నేను ఆయనను మాత్రం మాస్టారూ అని పిలిచేవాణ్ని. నన్ను గుర్తుపట్ట గలరా నిర్మలగారూ" అన్నారు ఉద్వేగంతో:

"గుర్తుంది డాక్టర్! గుర్తుంది" అన్నాను ఆశ్చర్యంతో. మళ్ళీ డాక్టర్ అన్నాడు "మీ నాన్న మీ పెళ్ళి మీ చెల్లి—పెళ్ళికన్న ముందు చెయ్యాలని పడ్డబాధ నాకు తెల్సు నిర్మలగారూ. కాని అప్పట్లో నేనేమీ చేయగలిగిందిలేదు. మీకేం అభ్యంతరం లేకపోతే నేను ఇప్పుడు మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటాను; ఏమంటారు" అని నాతట్టు ఆత్రంగా చూశారు.

"థాంక్స్ డాక్టర్! మా నాన్ననడిగొస్తాను డాక్టర్" అంటూ పరుగెత్తుకు వెళ్ళిపోయాను.

నాన్న కొనవూపిరితో ఉన్నారు.

"వచ్చావా అమ్మా! డాక్టర్ ఎందుకమ్మా రమ్మన్నారు" అన్నారు ఆయాసపడుతూ. సంగతి వివరించాను.

"నిజంగానా అమ్మా! అదృష్టవంతురాలివమ్మా! ఇన్నాళ్ళు పడ్డకష్టాలు గట్టెక్కాయమ్మా నీకు. నేనేమీ నీకు చెయ్యలేకపోయినా భగవంతుడు నాకు అపవాదు రాకుండా.... చేశాడమ్మా! నా ప్రాణం హాయిగా పోతుందమ్మా! నిన్నింకా కష్టపెట్ట లేనమ్మా" మీ అన్నయ్యుంటే ఎంత సంతోషిస్తాడో అమ్మా..... ఈ మాటకు. ఎక్కడన్నా కనబడ్తాడేమో, గోపీ అంటూ పోయాడని చెప్పమ్మా.... నిన్నింక కష్టపెట్టనమ్మా .... కష్టపెట్టను" అంటూ కన్నుమూశారు.

"అదీ శ్యామలా జరిగింది" అంది నిర్మల.

"నాన్నా" అనే కేకతో అందరం అదిరిపోయాము. గోపీ చేతిలోని చీర పాకెట్టు—జారి నిర్మల ఒళ్ళో పడింది. ★